# రుద్రాక్ష మహాత్మ్యం



## శ్రీ కామాక్షి పీఠం

శ్రీకామాక్షి దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ శైలేంద్రనాథ్ శర్మ గారు
ఫోన్ : 84484 44356

# నమస్కృతులు



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దంతం భక్తానం ఏకదంత ముపాస్మహే

అందరికి నమస్కారం ఎల్లప్పుడూ మీపై భగవంతుని కృపా కటాక్ష వీక్షణాలు సదా ఉంటాయని భావిస్తూ ఈ కలియుగంలో మానవులు వృత్తి, ఉద్యోగ సమస్యలు, సంతానం, కుటుంబ సమస్యలు సామాజిక సమస్యలు ప్రతి ఒకరికి ఉండి వారిని కలతకు గురి చేస్తున్నాయి. కోటీశ్వరుడైన మనిషి నుండి కడుబీద వారి వరకు ఉండే ముఖ్య సమస్యలు ఇవేయై ఉంటాయి. ఈ సమస్యలును తీర్చుకోవటానికి సాక్ష్యాత్ రుద్రుడు చెప్పిన పరిహారం రుద్రాక్ష ధారణ.

## రుద్రాక్ష - మహాత్మ్యము

సకల ప్రాణికోటికి జీవం ఉంటుంది. అదే ఆత్మ ప్రాణం ఉండే ప్రతి జీవిలో ఆత్మ అంతర్లిప్తంగా ఉంటుంది. ఆ ఆత్మ నిరంతరం పరమాత్మ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. జీవాత్మ పరమాత్మను చేరే లోపు మధ్య గల కాలం జీవితం ఈ జీవితంలో మనుష్యుడు లేదా ప్రాణులు అరిషడ్వార్గులకు లోనై నడుస్తుంది. ఇలా ఉన్న మనుష్య ప్రాణం జ్ఞానంతో ఉంటుంది. ఈ జ్ఞానం ఉన్న మనుష్యుడు ధర్మం, అర్ధం కామము, మోక్షం చతుర్విధ పురుషార్ధాలపై లోబడి జీవితం సాగించాలి. ఇలా ఉన్న మానవళి అనేక రకములైన కామ్యములతో జీవనం సాగిస్తారు. జీవి పుట్టుకతో మాతృత్వం అనేబంధంతో మొదలై పితృత్వం ఇంకా రకరకాల బంధాలతో ప్రారంభమై సంసారం అనే సాగరంలో తృప్తి అనే గమ్యంను చేరుటకు సృష్టి ఆరంభం నుండి ఎన్నో ప్రయాసలతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఇలా సాగించే తరుణంలో ఎన్నో అదృష్టదాయక వస్తువులు, కోర్కెలు తీర్చే మంత్రాలు, యంత్రాలు సమస్యల నుండి బయటపడ వేసే తంత్రాలు ఎన్నో ఉంటాయి. వీటిలో ఉత్కృష్టమైనది సాక్ష్యాత్ పరమశివుడి అక్షువు నుండి జాలు వారిన బిందువు నుండి ఏర్పడిన రుద్రాక్షలు. ఈ రుద్రాక్షలు వీటి చరిత్ర వీటిని ధరించడం వల్ల వచ్చే ఫలితాలు అన్ని సామవేదంలోను, పద్మపురాణంలోను, లింగపురాణంలోను, స్కాందపురాణంలోను, గురుచరిత్రలోను, శ్రీదేవి భాగవతంలోను, రుద్రాక్షజాబలోపనిషత్‌లోను, శివపురాణంలోను రుద్రాక్షలు గురించి వాటి మహాత్మ్యం గురించి వాటి దివ్యశక్తులు గురించి వివరించి ఉన్నారు.

## రుద్రాక్షలు - ఫలితాలు

రుద్రాక్షల్లో ఒక్కో రుద్రాక్ష ఒక్కో ఫలితాన్ని ఇస్తాయి. ఇవికాక రెండుమూడు రుద్రాక్షలను కాని మన కోరిక మేరకు కాని కొన్ని రుద్రాక్షలను ఒకటిగా కాంబినేషన్‌గా ధరించి మిశ్రమ ఫలితాలు పొందవచ్చు. రుద్రాక్షలను ధరించి వెంటనే ఫలితాలు ఆశించరాదు కనీసం 41 రోజులు / 108 రోజులు ధరించి ఆపై కూడా ఫలితం ఆశించిన స్థాయిలో లేకుంటే అప్పడు మీకు సూచించిన గురువుని సంప్రదించి మరలా ఏదేని రుద్రాక్షను కలపవలెనన్న వాటితో కలిపి ధరిస్తూ ఆ రుద్రాక్ష మాల మంత్ర జపం ద్వారా శుభ ఫలితాలు ఆశించవచ్చు. జోతిష్య శాస్త్ర పరంగా గాని ఇష్టకామ్యము మేరకు గాని రుద్రాక్షలను ధరించి జోతిష్య పరమైన దోషాలను తొలగించుకోవడమే కాకుండా ఇష్టకామ్యములను నెరవేర్చుకొనవచ్చును.

## రుద్రాక్షలను ఎలా ధరించాలి

రుద్రాక్షలు మొదటిసారిగా ఏదేని శుభ మూహూర్తమున పంచగవ్యములతో శుద్ధి చేసి ఆపై పిదప శుద్ధ గంగాజలంలో శుద్ధి చేసి గంధం కుంకుమ అద్ది పరమేశ్వరుని చెంత ఉంచి మహాన్యాన పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరిపించి ఆపై రుద్రాక్షకు సంబంధించిన మాల మంత్రాలతో ఆరుద్రాక్షలలో జీవశక్తిని చైతన్యపరిచి ఆ రుద్రాక్ష అధి దేవతలను స్వరూప దేవతలను ఆవాహనగావించి ప్రాణ ప్రతిష్ఠగావించి ఆతర్వాత రుద్రాక్షలను ధరించాలి.

## స్త్రీలు రుద్రాక్ష ధారణ చేయవచ్చునా?

తప్పకుండా స్త్రీలు రుద్రాక్షలను ధారణ చేయవచ్చును. ఇందులో ఎటువంటి సంశయం లేదు. స్త్రీ పురుషాది లింగభేదం లేకుండా వయోపరిమితి లేకుండా రుద్రాక్ష ధారణ చేయవచ్చు పురాణాలలో అనేక మంది ముని పత్నులు, దేవాదిదేవతలైన సీతా దేవి, సతీసావిత్రి, గాయత్రిదేవి, సరస్వతిదేవి ఇంకా ఎందరో స్త్రీ దేవతామూర్తులు కూడా రుద్రాక్ష ధారణ చేశారని అనేక పురాణ గ్రంథముల ద్వారా తెలుస్తుంది.

## రుద్రాక్షలు ధరించి మద్య మాంసంలు తినవచ్చునా?

అతి పవిత్రమైన రుద్రాక్షలు ధరించి ఒక జీవిని హింసించి చిత్రవధచేసి దాని రక్తమును దాని శరీర భాగములను వేరు చేసి వాటి కంపును భరించలేక పచ్చిది తినలేక దానికి రకరకాల సుగంధమూలికలతో కూడిన మసాలాలు కలిపి నోటికి రుచిగా చేసుకొని మలమల మరిగే నూనెలో వేసి వేయించి తినే మాంసం ఎంత హీనమైనదో తెలుస్తుంది. అలాంటి మాంసంను తినాలో వద్దో మీ విజ్ఞతకు వదిలేస్తున్నాం. మద్యపాన సేవన ఈ మద్యపానం వ్యసనంగా మారి ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి అయినా ఒకదానికి మనం బానిస అయ్యేది ఏంటి మనకే అది బానిస అవ్వాలి అనే తత్వం రావాలి. ఏదేమైనా పవిత్ర రుద్రాక్షలు ధరించి మధ్యపానం, మాంసం తినటం లాంటివి చేయరాదు.

## రుద్రాక్ష ధారణకు నియమాలు

1. రుద్రాక్షను ఒకటిగా కాని కాంబినేషన్‌గా ధరించవచ్చు.
2. స్త్రీ పురుష వయోభేదం రుద్రాక్ష ధరించడానికి లేదు.
3. భార్యభర్తల సంగమమున రుద్రాక్షలను ధరించరాదు. ఉదయం ధరించి రాత్రి తీసివేయుట మంచిది.
4. కంఠం నందు కాని శరీరం నందు ధరించిన రుద్రాక్షలతో జపం చేయరాదు. జపం చేసిన రుద్రాక్షలను మనం ధరించరాదు.
5. కుటుంబసభ్యులు ఒకరి మాలను ఒకరు ఒకరి రుద్రాక్షను ఒకరు ధరించరాదు.
6. స్త్రీలు బహిష్టు సమయం నందు రుద్రాక్ష ధారణ చేయరాదు.
7. చనిపోయిన వారి దగ్గరకు వెళ్ళేప్పుడు కర్మకాండలలో పాల్గొనేటప్పుడు రుద్రాక్షలను ధరించరాదు.
8. రుద్రాక్షను ధరించి మధ్యపానం, మాంసాహారం తినుట లాంటి పనులు చేయరాదు. పొరపాటున చేసిన తక్షణమే రుద్రాక్ష మునపటి శక్తిని కోల్పోయి నిర్వీర్యం అవుతుంది. మరలా ప్రాణ ప్రతిష్ట చేసిన యెడల కాని చైతన్య వంతం కానేరదు.
9. రుద్రాక్షలను ధరించుట అనేక సౌఖ్యాలు భోగ భాగ్యాలు కలుగుతాయి. పూర్వజన్మ కర్మలు భస్మమవుతాయి.
10. రుద్రాక్షను ధరించిన వారు రుద్రునితో సమానం కనుక కాలాను గుణంగా వచ్చే కష్టాలు వారిని ఏమి చేయలేవు.

## విన్నపం

రుద్రాక్షలు అసలైనవి, నకిలీవి రెండు ఉంటాయి వాటిని బట్టి ఫలితాలు ఉంటాయి. అంతేకాక రుద్రాక్షలను చైతన్యపరిచే జీవప్రాణ ప్రతిష్ఠాపన విధానం తెలిసిన వారు వద్ద తీసుకొన్న రుద్రాక్ష మాత్రమే అత్యధిక ఫలితాలను ఇవ్వగలదు. మిగతావి ఇవ్వచాలవు కనుక మీరు ఏదేని రుద్రాక్ష కావలెను అనుకున్న మీ పేరు గోత్రం సంకల్పం తెలియజేసిన అత్యంత శాస్త్రోక్తంగా పూజ జరిపించి మహిమాన్వితమైన రుద్రాక్షను మీకు ప్రసాదించగలం. రుద్రాక్ష ముఖాలు పరిమాణం, రంగును బట్టి రుద్రాక్ష ఖరీదు ఆధారపడి ఉంటుంది. కనుక మీ శక్తి మేరకు మీమీ సమస్యలను బట్టి రుద్రాక్షలను ధరించి సర్వ సౌభాగ్యాలు కలుగుతాయి.

శ్రీ కామాక్షి పీఠం

మీకు ఏదేని రుద్రాక్ష కావాలనుకుంటే మమ్మల్ని సంప్రదించండి

ప్లాట్ నెం. 103, స్వస్తిక్ ప్లాజా, హిమాలయా బుక్ వరల్డ్ పైన, మెయిన్‌రోడ్, యస్.ఆర్. నగర్, హైదరాబాద్.

సెల్ : 8448444356 వాట్సాప్ ద్వారా కూడా మేసేజ్ పంపండి

# ఏకముఖి రుద్రాక్ష



ఏకముఖి రుద్రాక్షకు
రవి అధిపతి

ఈ రుద్రాక్ష సాక్ష్యాత్తు పరమేశ్వర స్వరూపంకు ప్రతీక
ఈ రుద్రాక్ష యొక్క మహత్తు ఈశ్వరుడు షణ్ముఖినితో

"శ్రుణు షణ్ముఖతత్వేన వక్త్రే వక్త్రే తధా ఫలమ్
ఏకవక్త్రః శివః సాక్ష్యాత్ బ్రహ్మ హత్యం వ్యపోహతి"

వినుము షణ్ముఖా! ఈ ఏకముఖి రుద్రాక్ష ఎవరైతే ధరిస్తారో
బ్రహ్మహత్యాది మహా పాతకములు సైతం నశిస్తాయి.

సూర్య అనుగ్రహం కావలసినవారు జాతకంలో సూర్యగ్రహ అనుకూలత కావాలిసిన వారు ఈ ఏకముఖి ధరించి సత్ఫలితాలు పొందవచ్చు దీని ధారణ ఆధ్యాత్మిక శక్తి లభిస్తుంది భగవద్భక్తి మానసిక శాంతి లభిస్తుంది. ఆర్థికాభివృద్ధి సిరి సంపదలు కలుగుతాయి. ఈ రుద్రాక్షను సాక్ష్యాత్ శివ స్వరూపంగా భావించి పంచామృతాలైన ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, గంగాజలం, నారికేళజలంతో ఆ రుద్రాక్షకు సంబంధించిన మంత్రంతో ప్రాణ ప్రతిష్టగావించి రుద్రాక్షను విభూది, గంధం, కుంకుమ, పూలుతో పూజించి ఎరుపు ధారం నందు కాని బంగారం గొలుసులోకాని ధరించిన ఈశ్వరానుగ్రహంతో అఖండ ఐశ్వర్యాలు పొంది సామ్రాజ్యాధి సేవగా వెలుగొందుతారు.

# ద్విముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష అర్ధ నారీశ్వర తత్వానికి ప్రతీక

"ద్వి వక్త్రంతు మునిశ్రేష్ఠం చార్ధ నారీశ్వరాత్మకమ్
ధారణా దర్ధ నారీశం ప్రియతే తస్య నిత్యశః"

ఈ రుద్రాక్ష చంద్రభగవానుడు అధిపతి

ఓ మునిశ్రేష్టుడా రెండు దారలు కలిగిన ఈ రుద్రాక్ష అర్ధ నారీశ్వర ఆత్మ స్వరూపానికి ప్రతిరూపము. ఈ రుద్రాక్ష గురించి శివుడు భూసుండ మహర్షికి ఈ విధంగా చెప్తాడు ఈ రుద్రాక్ష పరబ్రహ్మ తొలిసాకార రూపం కనుక దీనిని బ్రహ్మ రుద్రాక్షగా భావిస్తారు. జాతక చక్రములో చంద్రగ్రహ దోషము కలవారు మానసిక ప్రశాంతత లేనివారు ఎల్లప్పుడు చింతతో బాధపడేవారు ఈ రుద్రాక్షతో సత్ఫలితాలు పొందవచ్చు. ఈ రుద్రాక్ష ధారణతో విధి నిర్వహణలో ఏకాగ్రత కల్గుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. భార్యభర్తల మధ్య అన్యోన్యత కలుగుతుంది. వ్యాపారాభివృద్ధి, వశీకరణ శక్తి కల్గుతాయి వ్యాపార జయం సర్వాభీష్ట సిద్ధి చేకూరుతుంది. ఈ మహిమాన్విత రుద్రాక్ష ఏదైనా పౌర్ణమి రోజున ధరిస్తే అధిక ఫలితం కల్గుతుంది. ఆరోజు మతిస్థిమితం లేని వారికి ధరింపచేసినా వారికి కూడా స్వస్థత చేకూరుతుందని ఈశ్వర వచనం.

# త్రి ముఖి రుద్రాక్ష



ఈ రుద్రక్ష రుద్ర స్వరూపంకు ప్రతీక

"త్రిముఖం చైవ రుద్రాక్ష మగ్నిత్ర స్వరూపకమ్
తద్ధారణాచ్చహృత భుక్తస్య తుష్యతి ప్రదనిత్యదా"

త్రిముఖి రుద్రాక్షకు కుజుడు అధిపతి

మూడు ముఖముల గల ఈ రుద్రాక్ష కాలాగ్ని రుద్ర స్వరూపం. సూర్య, చంద్ర, అగ్ని, అను త్రినేత్రములు గల రుద్రుడే కాలాగ్ని రుద్రుడు. ఈ రుద్రాక్షకు అధిపతి కుజుడు. సకల చరాచర జగత్తుకు మూలాధారమైన పరమాత్మ అయిన పరమేశ్వరుడు రుద్రస్వరూపం. ఈయన దక్షిణ అక్షువు సూర్య నేత్రంగాను స్వయం ప్రకాశం గల విష్ణువుగాను తెలుపుతారు. వామ అక్షువు చంద్రనేత్రం గాను ఆధారిత ప్రకాశం గల బ్రహ్మ స్వరూపంగా చెప్తారు. భృకుటి మధ్య ఉన్న పాలనేత్రము ప్రచండ కాలాగ్ని స్వరూపం మహేశ్వరుడుగాను చెప్తారు. ఇలా మూడు ముఖములు గల ఈ రుద్రాక్ష బహుశక్తివంతమైనది.

త్రిముఖములు గల ఈ రుద్రాక్ష అగ్ని స్వరూపం దీనిని ధరించితే అగ్నిదేవుడు సంతోషించి ధారకుల సర్వపాపాలు దహించివేస్తాడు. ముఖ్యముగా ప్రతి ఒక్క ఆడవారు ధరించాల్సిన రుద్రాక్ష ఈ రుద్రాక్షను మాంగల్యంలో ఎడమవైపున ధారణ చేయుట ద్వారా స్త్రీ ఋతు సంబంధ సమస్యలు నివారణ జరుగుతుంది. మాంగల్యంలో కనుక ధరిస్తే ఎలాంటి అంటు, ముట్టు కూడా ఉండవని చెప్తారు. ముఖ్యంగా పెళ్ళి కాని స్త్రీ పురుషులు జాతకంలో కుజదోషం కలవారు కుజుడు జాతకంలో నీచలో ఉన్న వారు ఈ రుద్రాక్షను ధరించిన వెంటనే శుభఫలితాలు పొందవచ్చు. నాగపంచమి, సుబ్రమణ్యషష్ఠి, లేదా ఏదేని మంగళవారం నాడు కుజహోరల్లో దీనిని ధరించిన తప్పక అదృష్టం వరిస్తుంది.

# చతుర్ముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష చతుర్ముఖ బ్రహ్మ స్వరూపంకు ప్రతీక

"చతుర్ముఖం తు రుద్రాక్షం చతుర్వక్త్ర స్వరూపకమ్
యద్ధారణాచయద్వక్త్రః ప్రియతే తస్య నిత్యదా"

చతుర్ముఖి రుద్రాక్షకు బుధుడు అధిపతి

నాలుగు ముఖములు కలిగిన ఈ రుద్రాక్ష బ్రహ్మ స్వరూపం వేదములును నాలుగు ముఖముల ద్వారా పారాయణ చేసిన తొలి పురుషుడు వేదవిధుడు సృష్టి కర్త అయిన చతుర్ముఖ బ్రహ్మ ఈ నాలుగు ముఖముల రుద్రాక్ష బ్రహ్మ దేవునికి సంకేతం. ఈ నాలుగు ముఖముల రుద్రాక్ష బ్రహ్మ స్వరూపం దీనిని ధరించిన వారి పట్ల బ్రహ్మదేవుడు సంతృష్టుడై నిత్యం జ్ఞానం అందిస్తాడు. జాతకంలో బుధుడు సరైన స్థానంలో లేని వారు బుధ బలం లేని వారు ఈ రుద్రాక్ష ధరించి ఫలితం పొందవచ్చు. ఈ రుద్రాక్ష ధారణతో బుద్ధి బలం పెరుగుతుంది. ఆలోచనా సామర్థ్యం విప్పారుతుంది. పండితులు, శాస్త్రజ్ఞులు పరిశోధకులు ఆచార్యులు దీనిని ధరిస్తే విశేష ప్రజ్ఞతో వీరు ముందుంటారు. ఆరోగ్యం అపార జ్ఞానం సంఘ గౌరవం కల్గుతాయి. విద్యార్థులు అందరు ధరించవలసిన మహత్తుగల రుద్రాక్ష. ఈ రుద్రాక్ష ధారణతో జ్ఞాపకశక్తి పెరిగి చతుర్ముఖ బ్రహ్మ దేవుడు అనుగ్రహం కలిగి విద్యలో ఆటంకాలు లేకుండా ముందుకు వెళ్ళగల్గుతారు.

# పంచముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష పంచముఖ బ్రహ్మ స్వరూపంకు ప్రతీక

"పంచవక్త్ర స్వయంరుద్రః కాలాగ్నిర్నామమేతతః
అగమ్యా గమనం చైవ తథాచా భక్ష్య భక్షణమ్
మచ్యతే నాత్ర సందేహః పంచ వక్త్రస్య ధారణాత్"

పంచ ముఖి రుద్రాక్షకు గురువు అధిపతి

పంచముఖి రుద్రాక్ష కాలాగ్ని రుద్రస్వరూపం. దీనిని ధరించడం వలన వ్యభిచార దోష పాపాలు, నిషేధిత ఆహారం తినడం వలన వచ్చే పాపాలతోపాటు బ్రహ్మహత్యా మహాపాతకం నుండి కూడా నివృత్తి పొంది ముక్తి పొందుతారు. అని శివుడు స్వయంగా చెప్పాడు. సర్వపాపాలు హరిస్తాయి మనశ్శాంతి కలుగుతుంది అనారోగ్య సమస్యలు పోయి ఆరోగ్యం కలుగుతుంది. ఈ రుద్రాక్షలు పచ్చిగా ఉన్నప్పుడు ఆ రుద్రాక్షల పైన బెరడు కనుక నీటిలో వేసుకొని ఆ నీటిని పరగడుపున సేవిస్తే జీర్ణకోశ వ్యాధులు నయం అవుతాయి. పంచముఖి రుద్రాక్ష పంచముఖ బ్రహ్మ స్వరూపం పంచభూతాలైన పృధ్వి, వాయువు, జలం, అగ్ని, ఆకాశంల యొక్క స్వరూపం ఈ రుద్రాక్ష. ఈ రుద్రాక్ష కాలాగ్ని రుద్ర స్వరూపం దీనిని అధిదేవత గురువు అనగా దేవతలకు సైతం గురువు ఆయనే బృహస్పతి. గురుగ్రహ దోషం ఉన్న వారు గురు బలం లేని వారు ఈ రుద్రాక్ష ధరించి నట్లైతే గురు బలం కలిగి ధనధాన్యాలతో సంతోషంగా జీవిస్తారు.

# షణ్ముఖి రుద్రాక్ష



ఈ షణ్ముఖి రుద్రాక్ష సాక్ష్యాత్ సుబ్రమణ్యస్వామి స్వరూపంకు ప్రతీక

"షడ్వక్త్రః కార్తికేయస్తు ధారయే దక్షిణే భుజే
భ్రూణహత్యాదిభిః పాపైర్ముచ్యతే నాత్య సంసయః"

షణ్ముఖి రుద్రాక్షకి శుక్రుడు అధిపతి

ఈ షణ్ముఖి రుద్రాక్షను కుడి భుజమునకు ధరించిన వారి జన్మజన్మల గర్భస్థ శిశు హత్యాది పాతకములు నశించి ఆత్మజ్ఞానం ఆరోగ్యం సంపదలు లభిస్తాయి. శుక్ర దోషం ఉన్నవారు శుక్ర అనుకూలత లేని వారు ధరించాలి. షష్టి తిథినాడు కృత్తికా నక్షత్రం నాడు ధరిస్తే విశేష ఫలితం ఈ రుద్రాక్ష పురుషులు కుడి చేతికి స్త్రీలు ఎడమ చేతి యందు ధరిస్తే అపార జ్ఞాన సిద్ధి కల్గుతుంది. ఈ రుద్రాక్ష ధారణతో వ్యాపార అభివృద్ధి, ఏకాగ్రత దృష్టి దోష నివారణ కల్గుతాయి. వివాహ సంబంధాలు ఎన్ని చూస్తున్నా కుదరని స్త్రీ, పురుషులు ఈ రుద్రాక్ష ధారణతో సత్ఫలితాలు పొందవచ్చు. స్త్రీలలో అనేక వ్యాధులుకు, బ్రహ్మహత్యా, శిశు హత్యా పాతకములుకు ఈ రుద్రాక్ష ధారణతో పోగొట్టుకోవచ్చు. ఈ రుద్రాక్ష కార్తికేయ స్వరూపం దీనిని ధరించిన ఆరోగ్య సంపదలు పొంది ఉత్తమ ఫలితాలు పొందుతారు.

# సప్తముఖి రుద్రాక్ష



ఈ సప్తముఖి రుద్రాక్ష సప్త మాతృకల స్వరూపానికి ప్రతీక.

"సప్తవక్త్రో మహాసేన అనంతో నామ నామతః
స్వర్ణస్తేయం గోవధం చకృత్యా పాప శతానిచ
ముచ్యతే నాత్ర సందేహః సప్త వక్త్రస్య ధారణాత్"

సప్తముఖి రుద్రాక్షకు శనైశ్చరుడు అధిపతి

ఈ రుద్రాక్ష స్వరూపం ఏడు ముఖాలతో ఉండి మన్మధ స్వరూపంగా లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. ఈ సప్తముఖి రుద్రాక్ష ధరించినచో సువర్ణం దొంగిలించిన పాపము గోహత్యాపాతకం వంటి మహాపాపాలు నశిస్తాయి. సప్తముఖి రుద్రాక్షకు అధిదేవత శనైశ్చరుడు ఏలినాటిశని, అష్టమశని, అర్ధాష్టమశని, చతుర్ధశని, నీచశని, శనిమహర్దశ, అంతర్దశ, ప్రత్యంతర్దశ నడుస్తున్నటువంటి జాతకులు ఈ సప్తముఖి రుద్రాక్ష ధరించిన శనిగ్రహ బాధలు నుండి విముక్తి పొందుతారు. సంపూర్ణ ఆరోగ్యం ఆయురారోగ్యాలు కలుగుతాయి. అష్ట దరిద్రాలు నశించి అష్టఐశ్వర్యాలు గుప్తనిధులు లభిస్తాయి. ఈ రుద్రాక్షను దీపావళి రోజుకాని శుక్రవారం నాడుకాని ధరించిన అష్టైశ్వర్యాలు కల్గుతాయి.
ఎవరైతే శనివారంనాడు ఈ రుద్రాక్షను సత్ బ్రాహ్మణుడికి దానం చేస్తారో వారు శని భగవానుని కృపకు పాత్రులవుతారు.

# అష్టముఖి రుద్రాక్ష



ఎనిమిది ముఖముల కల ఈ రుద్రాక్ష సాక్ష్యాత్ వినాయక స్వరూపంకు ప్రతీక

"అష్టవక్త్రో మహాసేన సాక్షాద్దేవో వినాయకః
మాన కూటాజం పాపం పరస్త్రీ జన్యమేవచ
తత్పాపం నభదేద్వత్స అష్టవక్త్రస్య ధారణాత్"

అష్టముఖి రుద్రాక్షకు రాహు గ్రహం అధిపతి

ఈ అష్టముఖి రుద్రాక్ష ధరించుట చేత పరస్త్రీ సాంగత్యం దొంగ సాక్ష్యాలు చెప్పటం, అబద్ధం ఆడటం వంటి పాపాలు తొలగుతాయి. ఈ రుద్రాక్ష ధారణ వలన తరుచూ వచ్చే పనులు ఆగి పోవడం తరుచూ ఏవో కారణాలు చేత అన్ని విఘ్నాలు కావటం వంటిని ఆగిపోతాయి. అష్టముఖి రుద్రాక్షకు అధిదేవత రాహు గ్రహం. రాహుగ్రహ పీడితులు రాహు మహర్దశ అంతర్దశ నడుస్తున్న వారు ధరించిన సర్వ సుఖాలు పొందుతారు. అష్టముఖి రుద్రాక్ష ధరించిన వారు పవిత్రమైన గంగాస్నానం వల్ల కలిగే పుణ్య ఫలితాలు పొందుతారు. వినాయక స్వరూపం కాబట్టి విజయాలు కలుగుతాయి. విద్యాబుద్ధులు కలుగుతాయి. వ్యాపారాభివృద్ధి, ఉద్యోగ ప్రాప్తి కలుగుతాయి. అష్ట దిక్కులు నుండి వచ్చే అన్ని విఘ్నాలను ఈ అష్టముఖి రుద్రాక్ష ధరించడం ద్వారా జయించవచ్చు.

# నవముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష నవ దుర్గా స్వరూపంకు ప్రతీక

"నవ వక్రంతు రుద్రాక్షం నవశక్త్యాధి దైవతమ్
తస్యధారణ మాత్రేన ప్రియంతే నవశక్తయః"

"నవ వక్త్రా భైరవస్తు ధారయే ద్యామ బాహ్యకే
భుక్తి ముక్తి ప్రదః ప్రోక్తా మమతుల్య బలోభవేత్
భ్రూణహత్యా సహస్రాణి, బ్రహ్మ హత్యాశతానిచ
సద్యః ప్రళయ మాయతి నవవక్త్రస్య ధారణాత్.

నవముఖి రుద్రాక్షకు భైరవుడు అధిపతి

ఈ తొమ్మిది ముఖములు గల ఈ రుద్రాక్ష భైరవ స్వరూపం ఈ రుద్రాక్ష ధారణతో నవగ్రహాలకు సంబంధించిన అనేక దోషాలు నుండి విముక్తి పొందవచ్చు. ఈ రుద్రాక్ష అధిపతి భైరవుడు. ముఖ్యంగా జాతక చక్రంలో గాని గోచారంలోగాని కేతుగ్రహం వల్ల పొందే అనేక ఇబ్బందులును ఈ నవముఖి రుద్రాక్ష పోగొడుతుంది. ఈ తొమ్మిది ముఖాలు రుద్రాక్ష దుర్గా స్వరూపం నవ దుర్గలుగా ఉంటుంది. ఈ నవ శక్త్యాధి దేవతులుకు ప్రతీకగా కూడా ఈ నవ ముఖి రుద్రాక్షను చెప్తారు. ఈ తొమ్మిది ముఖముల రుద్రాక్ష ఎడమ భుజానికి ధరిస్తే భుక్తి, ముక్తితోపాటు శివ సమాన పుణ్యం లభిస్తుంది. వెయ్యి శిశు హత్యలు, వెయ్యి బ్రాహ్మణ హత్యలు చేసిన పాపం కూడా ఈ రుద్రాక్ష ధారణ వలన ఆ పాతకాలు అన్ని సమసిపోతాయి. కుడి భుజమున ధరిస్తే పాండిత్యం, అద్భుత వాక్సిద్ధి నేర్పరితనం దేహ దారుడ్యం లభిస్తాయి.

## దశముఖి రుద్రాక్ష

ఈ రుద్రాక్ష జనార్ధుడి స్వరూపంకు ప్రతీతి.


దశముఖి రుద్రాక్షకు విష్ణువు అధిపతి

"దశ వక్త్రో మహాసేన సాక్షాద్దేవో జనార్ధనః
గ్రహాశ్చైవ పిశాచాశ్చ భేతాళ బ్రహ్మరాక్షసాః
నాగశ్చన దశస్తేహ దశవక్త్రస్య ధారణాత్"

దీనిని ధరించిన గ్రహబాధలు, పిశాచ, భేతాళ, బ్రహ్మరాక్షస సర్ప బాధలు తొలుగుతాయి. అనుకున్న కోరికలు నెరవేరును ఈ దశముఖి రుద్రాక్ష పది ముఖములు కలిగి నటువంటి రుద్రాక్ష శ్రీమహా విష్ణువు దశావతారాలుకు ఈ దశముఖి రుద్రాక్ష ప్రతీతి. దీనిని మెడలో ధరిస్తే క్షుద్ర శక్తుల ప్రయోగాలు అకాల మృత్యు దోషాలు తొలగిపోతాయి. నరఘోష, నరద్రిష్టి వంటివి కూడా తొలగుతాయి. ఈ రుద్రాక్షను తొలిఏకాదశి, ముక్కోటి ఏకాదశి పర్వదినాలలో విష్ణు పూజ చేసి ధరించడం పరమోత్కృష్టం. లేదా ఏదేని ఏకాదశి తిథి నందు కూడా ధరించి ఫలితాలు పొందవచ్చు. ఈ రుద్రాక్షను మంచి ముహూర్తమున నిర్ణయించికాని బుధవారం నాడు కాని ఉదయం 6.00 గంటల నుండి 7.00 గంటల లోపు ధరించవచ్చు.

## ఏకాదశ ముఖి రుద్రాక్ష

(ఈ రుద్రాక్ష ఏకాదశ రుద్రుల స్వరూపంకు ప్రతీక)


ఏకాదశ ముఖి రుద్రాక్షకు ఇంద్రుడు అధిపతి

"ఏకాదశాస్యో రుద్రాహిరు ద్వైశ్చై కాదశాః స్మృతాః
శిఖాయాం ధారయేసిత్యం తస్యపుణ్యఫలం శృణు
అశ్వమేధ చైవ సహస్రాణి వాజపేయ శతాని చ
గ్రహణే చైవ సోమస్య సమ్యగ్దత్తస్య యత్ఫలమ్
తత్ఫలం లభతెమర్త్యోని రుద్ర వక్త్రస్య ధారణాత్"

పదకొండు ముఖాలు కలిగిన ఈ రుద్రాక్ష ధారణ అత్యద్భుతం. ఇది వీరభద్ర స్వరూపం గానూ హనుమత్ స్వరూపంగాను భావిస్తారు. దీనికి అధిదేవత ఇంద్రుడు. ఇంద్రుడే చెంత ఉంటే ఎలాంటి ఫలితాలు ఉంటాయా ఈ రుద్రాక్ష ధారణతో అలాంటి ఫలితాలు కలుగుతాయి. ఈ రుద్రాక్షను శిఖ యందు ధరించిన వేయి అశ్వమేధయాగాలు నూరు వాజపేయ యాగములు చేసిన ఫలితం లభిస్తుంది. చంద్రగ్రహణ సమయంలో ఈ రుద్రాక్షను దానం చేసిన అద్భుతమైన పుణ్య ఫలం కలిగి శివ సాన్నిధ్యం లభిస్తుందని పరమశివుడు తన కుమారుడైన కార్తికేయునికి చెప్పాడు . దీనిని ధరించిన వారు శివుని వలె ప్రకాశించెదరు. వీరికి పునర్జన్మ ఉండదు. ధైర్యం, సంపద, జ్ఞానాభివృద్ధి, వైవాహిక సుఖం సంతోషం కలుగుతాయి. ఈ రుద్రాక్ష మాసశివరాత్రి, మహాశివరాత్రి పర్వదినముల యందు కాని, కార్తీక మాఘ మాసములలో వచ్చే సోమవారాలు యందు కాని ధరించుట ఉత్తమం. ఏదేని సోమవారంనాడు ప్రాతఃకాలంలో రుద్రాభిషేకం ధరించుట ద్వారా కూడా ఉదయం 6.00 సమయంలో ధరించి అనేకానేక అద్భుత ఫలితాలు పొందవచ్చు.

## ద్వాదశముఖి రుద్రాక్ష

ద్వాదశ ఆదిత్య స్వరూపంకు ప్రతీక


ద్వాదశముఖి రుద్రాక్షకు విష్ణువు అధిపతి

"ద్వాదశాస్యోహి రుద్రాక్షః సాక్షాద్దేవ ప్రభాకరః
రుద్రాక్షం ద్వాదశాస్యస్తు ధారయేత్కంఠ దేశతః
గవాంవధంనరవధం మహారత్నం హరన్తియే
నశ్యన్తితాని పాపాని వక్త్ర ద్వాదశ ధారణాత్
ఆదిత్యాశ్చైవ సర్వే ద్వాదశై వవ్యవస్థితాః"

ఈ రుద్రాక్ష దీనిని ధరించిన గోహత్య, నరహత్యాధి పాతకాలు మణులు నవరత్నాలు దొంగిలించటం వలన వచ్చే పాపాలు నశిస్తాయి దీనికి ఇంద్రుడు, ధాత, పర్జన్యుడు, త్వష్ట, పూష, అర్యముడు, భగుడు, వివస్వంతుడు, విష్ణువు, అంశమంతుడు, దరుణుడు, మిత్రుడు అను పన్నెండు గురూ ద్వాదశాదిత్యులు. ఈ ద్వాదశ ముఖి రుద్రాక్ష ధారకులకు చోర భయం అగ్ని భయం ఉండదు. గర్భస్రావాలు జరగకుండా ఉంటాయి. ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆధ్యాత్మిక వికాశంతోపాటు ధారకులు సూర్య తేజస్సుతో ప్రకాశిస్తారు. రథ సప్తమి నాడు కాని ఆదివారం నాడు కాని బ్రాహ్మీ ముహూర్తం కాల మందు ధరించుట ద్వారా తేజోవంతులై ఉంటారు. మహాశక్తి సంపన్నులు అవుతారు ప్రత్యక్ష దైవం సూర్య నారాయణ మూర్తి ద్వాదశ రూపాల నిధి ఈ రుద్రాక్ష.

## త్రయోదశ ముఖి రుద్రాక్ష

(ఈ త్రయోదశ ముఖి సాక్ష్యాత్ కామధేను స్వరూపంకు ప్రతీక)



త్రయోదశ ముఖి రుద్రాక్షకు మన్మధుడు అధిపతి

"త్రయోదశస్యో రుద్రాక్షో సాక్షాద్దేవ పురంధరః
త్రయోదశాస్యం రుద్రాక్షం వత్సయోదారయేన్నరః
సర్వాన్ వా మాన వాప్నోతి సౌభాగ్యమతులం భవేత్
సర్వ రసాయనం చైవ ధాయవాదస్త దైవచ
సర్వసిద్ధ్యన్తి రుద్రాక్షన్ ధారయన్తిచ యేనరాః
ముచ్యన్తే పాతకైః సర్వైస్తధా చైవోపపాతకైః"

అత్యంత శక్తివంతమైన కోర్కెలు తీర్చే రుద్రాక్ష, ఈ రుద్రాక్ష దొరకటం అనన్య సామాన్యం. ఇది అదృష్ట జాతకులకు మాత్రమే అరుదుగా అసలైన రుద్రాక్ష లభిస్తుంది. ఇందులో గణపతి తొండం గల రుద్రాక్ష మరీ అరుదు లక్ష త్రయోదశి ముఖి రుద్రాక్షలలో ఒకటి ఇలాంటి రుద్రాక్ష దొరకటం దుర్లభం. కాని ఇది దొరికిన వారు మహీ మహేంద్రులై వెలుగొందుతారు. ఈ త్రయోదశి రుద్రాక్ష ధరించిన సిద్ధులు, వశీకరణ శక్తులు లభిస్తాయి. పేరు, హోదా కల్గుతాయి. వ్యాపారవంతులు కోర్కెలు నెరవేరాలనుకునేవారు తప్పక ధరించవలసిన రుద్రాక్ష రాజకీయ నాయకులు తప్పక ధరించాలి. మంచి హోదా ప్రేరు ప్రతిష్టలు కల్గుతాయి. ఇంద్ర భోగములు పొందాలనుకునే వారు తప్పక ధరించాల్సిన రుద్రాక్ష, ఈ దివ్య రుద్రాక్షను త్రయోదశి తిధి రోజున ఏకాదశ రుద్రాభిషేకం చేయించి ఆ రుద్రాక్ష మంత్రాలతో అభి మంత్రించి ధరించిన ఆరుద్రాక్ష సాక్ష్యాత్ ఇంద్రసమానం.

## చతుర్ధశముఖి రుద్రాక్ష

ఈ రుద్రాక్ష శివుడి యొక్క పాలనేత్ర స్వరూపంకు ప్రతీక



"చతుర్ధశ ముఖం చాక్షం రుద్రనేత్ర సముద్భవమ్
సర్వ వ్యాధి హరం చైవ సర్వదా రోగ మాప్నుయాత్"

చతుర్ధశముఖి రుద్రాక్షకు పరమేశ్వరుడు అధిపతి

పదునాల్గు ముఖము కలిగిన ఈ రుద్రాక్ష శివుడి యొక్క పాలనేత్ర స్వరూపం అనగా జ్ఞాననేత్రము లాంటిదని అర్థం. పదునాల్గు భువనాలును జయించే శక్తి ఈ రుద్రాక్ష ధారణ వలన కల్గుతుంది. ఈ రుద్రాక్ష ధరించిన వారు జ్ఞాన సిద్ధితోపాటు సర్వ వ్యాధులు పోగొట్టుకొని సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లుతారని భూసుండు మహర్షికి సాక్ష్యాత్ పరమశివుడు తెలిపెను. ఈ రుద్రాక్షను వెండితో కాని బంగారంతో పానవట్టం మీద శివలింగంలా తయారు చేయించుకొని ప్రతిరోజు అభిషేకాధి పూజలు నిర్వహించడం ద్వారా కీర్తి ప్రతిష్టలు బాగా పెరుగుతాయి. అపజయం అనేది అసలు రానేరాదు. చతుర్ధశ భువనాలలో రారాజుగా వెలుగొందుతారు. ముఖ్యముగా సినీనటులు, వ్యాపారవేత్తలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ వేత్తలు, పరిపాలనా దక్షులుగా ఉండినవారు ఈ రుద్రాక్షను తప్పక ధరించాలి. ఈ రుద్రాక్షను మాసశివరాత్రి, మహాశివరాత్రి పర్వదినాలలో కానీ ఏదైనా సోమవారం నాడుకాని, మాఘ మాసంలో వచ్చే సోమవారం నాడుకాని ఉదయం 6.00 గంటల నుండి 7.00 గంటల మధ్య ఏకాదశ రుద్రాభిషేకంలో ఈ రుద్రాక్షను ఉంచి తత్ మంత్రాలతో ప్రాణ ప్రతిష్ట చేసిన రుద్రాక్షను ధరిస్తే పైన తెలిపిన ఫలితాలు ఖచ్చితంగా పొందుతారు.

## పంచదశ ముఖి రుద్రాక్ష

ఈ రుద్రాక్ష పశుపతి నాధుని స్వరూపంకు ప్రతీక



" పశ్యన్నపి నిషిద్ధంశ్చతదా శృణ్వన్నపి స్వరేద్
శ్రీఘ్రున్నపి, తధా చాననసీ ప్రళపన్నసి సంతతమ్
కుర్వున్నపి సదా గచ్ఛ విస్ృజన్నపి, మానవ
రుద్రాక్ష ధారణా దేవ సర్వపాపైర్న లిప్యతే"

పంచదశముఖి రుద్రాక్షకు పరమేశ్వరుడు అధిపతి

ఈ రుద్రాక్షను నేపాలీలు పూజలో ఉంచి ఫలితాలు పొందుతారు ఈ రుద్రాక్ష ధరించడం ఎన్నో తెలిసి తెలియక చేసిన కర్మల నుండి బయటపడతారు. చూడకూడని వాటిని చూసిన పాపాలు, ఈ రుద్రాక్ష ధారణచే విముక్తులు అవుతారు. పశువు పరమాత్మ ఏకాత్మ స్వరూపాలను తెలిపే ఈ రుద్రాక్ష పంచదశముఖి రుద్రాక్ష. సాధారణంగా మానవుడ్ని పశువుతో పోలుస్తారు. పరమేశ్వరుడ్ని పశుపతిగా చెప్తుంటారు. నిషిద్ధములును చూస్తూ స్మరిస్తూ, ఆఘ్రాణిస్తూ తింటూ ఆనందిస్తూ సంచరించడం పశు లక్షణం అలా కర్మలు చేయటం వలన వచ్చే పాపాల నుండి మనుష్యుడు ఈ రుద్రాక్ష ధారణ చేత విముక్తుడు అవుతారు. దీనిని ధరిస్తే ఆత్మస్థైర్యం, ఆధ్యాత్మిక శక్తి, ఇనుమడిస్తుంది. అసలైన రుద్రాక్ష దొరకటం దుర్లభం దొరికినప్పుడు రుద్రాక్షను తగిన రీతిలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రాణప్రతిష్ట గావించడం అంత సులభం కాదు. నిష్ణాతులైన కొద్ది మంది మాత్రమే రుద్రాక్షలను మరింత విద్యుత్‌శక్తితోని మెరుపులాగా చైతన్య వంతంగా మార్చగలరు. ఇలాంటి రుద్రాక్ష ధరించడం ద్వారా మాత్రమే అత్యంత అద్భుతమైన ఫలితాలు పొందుతారు.

# షోడశ ముఖి రుద్రాక్ష

(ఈ రుద్రాక్ష సాక్ష్యాత్ అమ్మవారి స్వరూపంకు ప్రతీక)

"పురుషాణాం యధా విష్ణుం గ్రహణాం యధారవి
నదీనాం యధాగంగా, మునీనాం కశ్యపో యధా
ఉచ్ఛైః శ్వా యధాశ్వానాం దేవానా మీశ్వరో యధా
దేవీనాం తు యధా గౌరీ తద్వైశ్రేష్ట మిదం భవత్"



షోడశముఖి రుద్రాక్షకు త్రిపురసుందరిదేవి అధిపతి

ఆతల్లి లలితా త్రిపురసుందరి దేవి ప్రతీకగా ఈ రుద్రాక్షను చెప్పుకుంటారు. సకల ఐశ్వర్యప్రదాయిని సకల శత్రు సంహారిణి, సకల మనోకామ్యభీష్ట ఫలదాయిని ఐన ఈ త్రిపురసుందరిదేవి జగత్తును నడిపేశక్తి. ఈమె శక్తి చేతనే సృష్టి నడవబడుతుంది. శివపురాణం నందు ఈ రుద్రాక్ష పురుషులలో ఉత్తమ పురుషుడిగా విష్ణువు గ్రహములలో ఆధిక్యుడుగా సూర్యుడు, నదులలో ఉన్నతమైనదిగా గంగానది, మునులలో శ్రేష్టుడు కశ్యపుడు, అశ్వాలలో ఉత్తమమైనదిగా ఉచ్ఛైశ్వము. దేవతలలో అగ్రగణ్యుడు ఈశ్వరుడు, సకల దేవతలలో సర్వేశ్వరి ఆ గౌరిదేవి ఎలా శక్తి సమములో అట్లే ఈ రుద్రాక్ష కూడా మహత్తుగల రుద్రాక్ష అని పరమశివుడు తెలిపారు. ఈ రుద్రాక్ష ధరించిన అన్నింట జయములు సిద్ధిస్తాయి. అణిమాది సిద్ధులు కలుగుతాయి. గృహమున పీఠము ఏర్పరిచి పూజించే వారికి వారి ఇంట కనకవర్షం కురుస్తుంది. గ్రహ సంబంధ ఈతి బాధలు నివారణకు ఋణ సంబంధమైన సమస్యల నుండి విముక్తి, సంతోషం కార్య జయమును కల్గించును. ఈ రుద్రాక్ష అధిదేవత రాహువు కనుక శుక్రవారం నాడు రాహుకాలం నందు కుంకుమార్చన చేసి ధరించడం ద్వారా త్రిపురసుందరి దేవి (షోడశిదేవి) అనుగ్రహం పొందవచ్చు.

# దశ సప్తముఖి రుద్రాక్ష

ఈ రుద్రాక్ష సాక్ష్యాత్ విశ్వకర్మ స్వరూపంకు ప్రతీక



"రుద్రాక్ష ధారీ సతతం వందనీయస్తధా నరైః
ఉచ్ఛిష్టో వా కర్మస్థో యుక్తో వా సర్వపాతకైః
ముచ్యతే సర్వపాపేభ్యో రుద్రాక్షస్యతు ధారణా"

దశ సప్తముఖి రుద్రాక్షకు విశ్వకర్మ అధిపతి

దేవశిల్పి అయిన విశ్వకర్మ క్రియేటికి అధిపతి. ఈయన శివపార్వతుల కోసం కైలాసంను, రావణుడు కోసం లంకా నగరాన్ని, కుభేరుడు కోసం అలకాపురిని నిర్మించాడు. ఈ రుద్రాక్షను ధరించిన మనిషి యొక్క సుప్త చేతనాత్మకశక్తి సరిగా పనిచేసి వారిని గొప్పవారిగా చేస్తుందనుటలో సందేహం లేదు. సైంటిస్టులు, రచయితలు, ఇంజినీర్లు, కళాకారులు, ఈ రుద్రాక్షను తప్పక ధరించాలి. రుద్రాక్షలను ధరించేవారు సదా పూజనీయులై ఉంటారు. నీచమైన విహితమైన సర్వ పాతకములకు కారణమయ్యే కర్మలను ఆచరించిన వారైనా రుద్రాక్ష ధారణచేత సమస్త పాపముల నుండి విముక్తి పొందుతారు. అని శివపురాణం వివరిస్తోంది. ఈ రుద్రాక్ష ధారణతో సంపద అఖండంగా లభిస్తుంది. ఆస్తి పాస్తులు పెరుగుతాయి. ఆకస్మిక లాభము లిచ్చు లాటరీ తదితరములందు లాభములు చేకూరతాయి. చేయు వృత్తి ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరుకుంటారు. అంతశక్తివంతమైన ఈ రుద్రాక్ష అసలైనవి దొరకటం కష్టం కనుక జాగ్రత్తగా నిపుణులైన వారి దగ్గర తీసుకొని ఆ రుద్రాక్షకు సంబంధించి ఆ రుద్రాక్ష మంత్రంతో ప్రాణ ప్రతిష్ఠ చేయించి ధరించిన పైన తెలిపిన శుభ ఫలితాలు తప్పక పొందుతారు.

# అష్టాదశముఖి రుద్రాక్ష

రుద్రాక్ష భూదేవి స్వరూపంకు ప్రతీక, భూదేవి అనగా ప్రకృతి.



"ఫలస్య దర్శనే పుణ్యం స్పర్శాత్కోటి గుణంభవేత్
శతకోటి గుణం పుణ్యం ధారణాల్లభతే నరః
లక్షకోటి సహస్రాణి, లక్షకోటి శతానిచా
జ పాచ్ఛ లభతే నిత్యం నాత్రకార్యవిచారణా"

అష్టాదశముఖి రుద్రాక్షకు భూదేవి అధిపతి

ఈ భూదేవికి అధిపతిగా ఈ రుద్రాక్షను చెప్తారు. ఈ రుద్రాక్ష యొక్క మహత్తును శివపురాణం ఇలా అభివర్ణించింది. ఈ రుద్రాక్షను దర్శిస్తే పుణ్యం స్పర్శించినంతనే కోటిరెట్ల పుణ్యము అంతకన్నా నూరుకోట్ల రెట్ల పుణ్యము దీనిని ధరించిన వారికి లభిస్తుంది. ఈ రుద్రాక్ష మాల జపము చేత లక్ష కోట్ల రెట్లు మరియు సహస్ర లక్ష కోటిరెట్ల పుణ్యఫలం ఈ రుద్రాక్ష వలన లభిస్తుంది. ఈ రుద్రాక్ష ధారణ వలన భూదేవి అంతట ఓర్పు కలుగుతుంది. ఈ రుద్రాక్ష భూసంబంధమైన వివాదాలు తొలగిస్తుంది. భూమిపై ఆధిపత్యం అధికారాన్ని ప్రసాదిస్తుంది. ఇది ధరించిన వారు భూమి పుత్రులుగా ఉంటారు. ఈ రుద్రాక్ష ధరించిన భూలోకమున చక్రవర్తిత్వము సిద్ధించపజేయును. భూసంబంధమైన లాభములు కావల్సినవారు రియల్ఎస్టేట్ వారు తప్పక ధరించాల్సిన అమూల్య రుద్రాక్ష. ఎటువంటి అవరోధాలు లేకుండా అవధులు లేని అభ్యున్నతిని ప్రసాదించగల మహిమగల రుద్రాక్ష ఈ అష్టాదశముఖి రుద్రాక్ష ఎవరైతే ఈ రుద్రాక్ష ధరించాలనుకుంటున్నారో వారు ప్రత్యేకంగా దీనిని వారి పేరు గోత్రాలతో పూజచేసి ప్రాణ ప్రతిష్ట చేయించి భూపాశుపత మహామంత్రాలతో అభిషేకం చేసి తదుపరి ధరించిన ధరణిలో రారాజుగా వెలుగొందుతారు.

# ఊనవింశతి ముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష నారాయణ స్వరూపంకు ప్రతీక

ఊనవింశతి ముఖి రుద్రాక్షకు బుధుడు అధిపతి

స్థితికారుడు అయిన నారాయణుడు నెలకొని ఉండే రుద్రాక్ష ఈ ఊనవింశతి ముఖి రుద్రాక్ష సాక్ష్యాత్ లక్ష్మీనారాయణుడు ఉండే ఈ రుద్రాక్ష ధారణచే శీఘ్ర లక్ష్మీ ప్రాప్తి, అఖండ ఐశ్వర్యాలు కలుగుతాయి. ఈ రుద్రాక్షను పాలించే గ్రహం బుధుడు. ఈయన వ్యాపారకారకుడు. కనుక వ్యాపారంలో అత్యధిక లాభాలు అనంతకోటి ఐశ్వర్యాలు ఇచ్చే అమూల్య రుద్రాక్ష ఎంతో మంది రాజకీయ నాయకులు, రియల్ఎస్టేట్‌వారు, పెద్ద కంపెనీలు నిర్వహిస్తున్న ఎందరో ఈ రుద్రాక్షను ధరించి వారు తమ వ్యాపారాలను అత్యద్భుతమైన గొప్ప స్థాయికి తీసుకుపోగలిగారు కారణం ఈ రుద్రాక్ష లక్ష్మీ నారాయణస్వరూపం కనుక ఈ రుద్రాక్షను ఏదేని ఏకాదశి తిథిన కాని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి లాంటి పర్వదినాలలోకాని శుక్రవారంనాడుకాని బుధవారం నాడు కాని ధరించి ఉత్తమ ఫలితాలు పొందవచ్చు. అత్యంత అరుదుగా లభించే ఈ రుద్రాక్ష ధర సామాన్యుడికి అందుబాటులో లేకపోవటం విచారకరం. ఎందుకంటే రుద్రాక్షలు పండే నేపాల్‌లో ఇవి దొరకటం చేత ఇవి అరుదుగా దొరకటం చేత దీని ద్వారా అత్యధికంగా ధనలాభాలు పొందుతారు అని వారికి తెలుసుకనుక ఫలితాలు వారికి ముందుగానే అవగతం కనుక వారు దీనిని వ్యాపార దృక్పదంతో ఖరీదుగానే అమ్ముతున్నారు. కనుక ఈ రుద్రాక్ష ధరించాలనుకునేవారు లక్ష్మీ నారాయణ స్వరూపమైన ఈ రుద్రాక్షను ఆయా మంత్రాలచేత ప్రాణప్రతిష్ట గావించి ధరించి ఫలితాలు పొందవచ్చు.

# వింశతి ముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష చతుర్ముఖ బ్రహ్మ స్వరూపంకు ప్రతీక

వింశతిముఖి రుద్రాక్షకు బ్రహ్మ అధిపతి

సృష్టికర్త శ్రీ మహావిష్ణువు నాభికమలం నుండి అవతరించిన బ్రహ్మ పంచముఖ స్వరూపుడైన పరమశివుడ్ని ధిక్కరించగా ఐదు ముఖములు గల బ్రహ్మ చతుర్ముఖ బ్రహ్మగా మారాడు. ఈ చతుర్ముఖ బ్రహ్మకు ప్రతిరూపం ఈ వింశతి ముఖి రుద్రాక్ష అహంకారం నశించాక బ్రహ్మ శివాంశ సంభూతుడయ్యాడు. మనిషి యొక్క జీవితం మొత్తం బ్రహ్మరాసిన రాత ఆధారంగానే జరుగుతూ ఉంటుంది. బ్రహ్మ దేవుడ్ని మనం గుడిలో కూడా పూజించలేము ఎందుకంటే బ్రహ్మ దేవుడికి ఆలయం కూడా లేవు కనుక ఆయన్ని ఆరాధిస్తే నడుస్తున్న కాలంలో ఉన్న కష్టాలు దరిద్రాలు, బాధలు అన్ని పోతాయి. ఆ బ్రహ్మ యొక్క స్వరూపమైన ఈ రుద్రాక్ష అతి శక్తివంతమైనది. దీనిని ధరించిన బ్రహ్మ రాసిన రాతను సైతం మార్చుకోవచ్చు. ఎందుకంటే సాక్ష్యాత్ బ్రహ్మ దేవుడు ఈ రుద్రాక్ష రూపంలో మనతో ఉంటాడు కనుక ఈ రుద్రాక్ష అన్ని గ్రహాలను శాసిస్తుంది. సృష్టికర్త కనుక తన యొక్క క్రియేటివిటీ, శక్తి సామర్థ్యాలు ధరించిన వారికి తప్పక కలుగుతాయి. ఎవరైనను ఈ రుద్రాక్షను ధరించవచ్చు. వింశతి ముఖి రుద్రాక్ష ధారకులకు వంశాభివృద్ధి ఇష్టకామ్యార్థసిద్ధి, జ్ఞానాభివృద్ధి కలిగి ఉంటారు. కనుక ఈ వింశతి ముఖి రుద్రాక్ష ధరించి బ్రహ్మదేవుడి అనుగ్రహం పొంది లోకంలో కాలంలో పడుతున్న సమస్యలను జయించవచ్చు.

# ఏక వింశతి ముఖి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష కుబేర స్వరూపకు ప్రతీక

ఊనవింశతి ముఖి రుద్రాక్షకు కుబేరుడు అధిపతి

అష్టఐశ్వర్యాలకు అధిపతి కుబేరుడు పరమ శివుడి యొక్క నిష్కలంక భక్తుడు కుబేరుడు. శివానుగ్రహం చేత నవనిధులుకు ఆయన అధిపతి అయ్యారు. అత్యంత విలువైన అరుదైన ఖరీదైన రుద్రాక్షలలో ఈ రుద్రాక్ష ఒకటి. లోకంలో ఉన్నటువంటి సమస్త ఐశ్వర్యాలు అన్ని కుబేరుని అధీనంలో ఉంటాయి. అంటే మహాలక్ష్మిదేవి అధి దేవత అనుకుంటే కుబేరుడు అధిపతి. మహాలక్ష్మి దేవి కరుణించిన కుబేరుడుని ప్రసన్నం చేసుకోకుంటే ధనం లభించడం కష్టం. బ్యాంక్ మేనేజర్ ద్వారా మనకు లోన్ వచ్చినా క్యాషియర్ క్యాష్ లేదు రేపురా ఎల్లుండిరండి అని చెప్పడం ఇది ఉదాహరణ మాత్రమే.

ప్రస్తుతం లక్షల రూపాయల్లో డిమాండ్ ఉన్న రుద్రాక్షల్లో నేపాల్ గుండ్రటి ఏకముఖి తర్వాత ఇది ఒకటి ఈ రుద్రాక్ష ధరించాలంటే పూర్వజన్మ సుకృతం కావాలి. ఎందుకంటే రాజయోగాన్ని ఇవ్వటంలో మన ప్రతి కోరికను నెరవేర్చుటలోను ఈ రుద్రాక్ష సహాయం చేస్తుంది. ఐశ్వర్యాధినేత కుబేర స్వరూపం ఐన ఈ రుద్రాక్ష ధరించడం అనన్య సామాన్యం. వ్యాపారస్తులు, రాజ్యప్రాప్తి కోరే వారు, కోట్లు గడించాలనుకునేవారు సులువుగా లాటరీలు గుర్రపుపందెంలు, ఏదైనా జూదం ద్వారా డబ్బు గెలవాలనుకునే వారు రియల్ఎస్టేట్ వ్యాపారస్తులు, పెద్ద పెద్ద సంస్థలు పెట్టి నడిపి లక్షల కోట్లు సంపాదించాలనుకునేవారు సులువుగా పనులు కావాలనుకునేవారు ఈ రుద్రాక్ష రాజమును ధరించుట తప్ప వేరొక మార్గం లేదు.

## గర్భ గౌరి రుద్రాక్ష



ఈ రుద్రాక్ష గౌరి విఘ్నేశ్వర స్వరూపకు ప్రతీక

జగన్మాత అయిన పరమేశ్వరి సృష్టి అంతటికి తల్లి ఆ తల్లి స్వరూపమైన ఏ స్త్రీ అయినా సంతానం లేకుంటే ఆ తల్లికి కూడా తీరని బాధ కనుకనే ఆ తల్లి ఇచ్చిన ఒక వరం ఈ గర్భ గౌరి రుద్రాక్ష. సంతానం లేనటువంటి స్త్రీలు ఈ రుద్రాక్షను ధరించి, కొన్ని విధి విధానాలు పాటించి సంతాన పాశుపత అభిషేకంను చేయించుకొని గర్భరక్షాంబికా స్తోత్రం చదువుతూ తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలోని తిరుకడక్కూర్‌లోని గర్భ రక్షాంభికా ఆలయంలో అభిషేకం చేయించి అక్కడ నిద్రించి అమ్మ వారిని వేడుకొని అక్కడ సంతానం కోసం ఇచ్చే నెయ్యి ప్రసాదంను స్వీకరించి నూటికి నూరుపాళ్ళు సంతానం పొందవచ్చు. ఎంతో మందికి మేము ఇలా సంతానం లేని వారికి పరిహారాలు చెయ్యగా వారు సంతానవంతులై సంతోషంగా ఉన్నారు. డాక్టర్లు పరీక్షలు టెక్నాలజీ ఏమి చేయలేని మిరాకిల్స్ మనం చూడవచ్చు. ఎవరైన సంతాన హీనతతో బాధ పడుతుంటే వారు తప్పని సరిగా నన్ను సంప్రదించండి. సంతానం కల్గుతుంది. ఆ తల్లి దయ వలన.

## గౌరి శంకర్ రుద్రాక్ష



ఈ రుద్రాక్ష అర్ధనారీశ్వర స్వరూపంకు ప్రతీక

రెండు రుద్రాక్షలు ఒకదానితో ఒకటి కలిసి ఉన్నట్లు కనిపించే ఈ రుద్రాక్ష గౌరిశంకర్ రుద్రాక్ష. పార్వతీపరమేశ్వర ప్రతీకగా ఉండే ఈ రుద్రాక్ష చాలా మహిమ గల రుద్రాక్ష ఈ రుద్రాక్షను గృహస్థులైతే పూజలో మాత్రమే ఉంచవలెను. సన్యాసులు ధరించవచ్చు. భార్యభర్తల కలతలను పోగొట్టి అర్ధనారీశ్వర స్వరూపం ఈ రుద్రాక్ష. ఈ రుద్రాక్షలను తెలివైన కొందరు వ్యాపార నేపథ్యంగా 2 పంచముఖి రుద్రాక్షలను కోసి అంటించి అమ్ముతారు. కాబట్టి రుద్రాక్షలను కొనేముందు ఎక్కడ పడితే అక్కడ తీసుకొని ధరించినా పూజించినా వాటి ఫలితాలు రావు అందుకే చాలా మంది ఫలితాలు రాలేదని వాపోతుంటారు. ఏదైనా శాస్త్రోక్తంగా విధి విధానంగా చేస్తేనే ఫలితాలు వస్తాయి. కనుక తస్మాత్ జాగ్రత్త!

## త్రిజుటి రుద్రాక్ష



బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపమైన ఈ రుద్రాక్ష

అత్యంత శక్తివంతమైనది. త్రిమూర్త్యాత్మకమైన ఈ రుద్రాక్ష ధరించిన వారు ప్రజా పరిపాలకుడు కాగలడు. ఇది ధరించిన వారిపై ఎలాంటి క్షుద్ర మంత్రతంత్ర ప్రయోగాలు పనిచేయవు. సకల రుద్రాక్షలకు ధారణ చేసిన ఫలితం ఈ త్రిజుటి రుద్రాక్ష ధరించితే కలుగుతుంది. అత్యంత కీర్తి ప్రతిష్టలు ఉన్నతమైన జీవితం విలాసవంతమైన ఇంద్రభోగం ఇవన్ని ఈ రుద్రాక్ష ధారణతో కల్గుతాయి. ఈ రుద్రాక్షను ధారణ చేయలేని వారు పూజలో ఉంచి తగు ఫలితాలు పొందవచ్చు. ఈ త్రిజుటి రుద్రాక్షను ఒక్కటిగాకాని ఇంద్రమాల లేదా మహా సిద్ధమాల కాంబినేషన్‌లో ధరి ంచిన రుద్రాక్ష అత్యంత శక్తివంతమవుతుంది. ఈ రుద్రాక్షను గురు పౌర్ణమి రోజుకాని ఏదేని గురువారం నాడు కాని ధరించి అభిషేకాది కార్యక్రమాలు మంత్రములతో రుద్రాక్షను ప్రాణ ప్రతిష్ట కావించి ధరించి గొప్ప ఫలితం పొందవచ్చు.

## మహా సిద్ధమాల



సర్వ సాధారణంగా ఒక్కొక్క రుద్రాక్షకు కొన్ని రకాల విశేష ఫలితాలు ఉంటాయి. అలాంటిది ఒకటి నుండి పదునాల్గు ముఖములు వరకు ఉన్న రుద్రాక్షలను ఒకేచోట మాలగా కూరిస్తే వచ్చే ఫలితాలు చెప్పటం అసాధ్యం. కాని మచ్చుకు కొన్ని ఫలితాలను తెలుసుకుందాం. ఈ సిద్ధమాల ధరించిన వారి దేహం తేజోవంతమై ఉంటుంది. వారి చుట్టూ ఒక తేజో వలయం ఏర్పడి వారిని రక్షిస్తూ ఉంటుంది. ఈ సిద్ధమాలలోని ఒకటి నుండి పదునాల్గు వరకు ఉన్న రుద్రాక్షలకు ఒక్కో రుద్రాక్షకు ఒక్కో అధిదేవత, ఒక్కో గ్రహదేవత పాలిస్తూ ఉంటారు. వారందరూ ఒక్కసారిగా శరీరంపై శక్తి ప్రసారణ చేయటం ప్రారంభిస్తే చేసే పనిలో తిరుగుండదు. ప్రతి పని విఘ్నాలు లేకుండా విజయం వరిస్తుంది. నాణ్యమైన రుద్రాక్షలను ఏరికూర్చి మాలగా బంగారంలో కాని వెండిలోకాని మాలగా కూర్చి 14 రుద్రాక్షల పాలన, గ్రహ దేవతలు, అధిదేవతలును పూజించి వారిని ఆవాహన చేసి మంత్రాలతో కంటికి కనిపించని అతీతశక్తిని రుద్రాక్షల్లో ప్రాణ ప్రతిష్ట చేసిన ఆ మాల యొక్క మహత్తు చెప్పటం మానవ సాధ్యం కాదు.

## గణేష్ ముఖి రుద్రాక్ష



గణేష్ ముఖి రుద్రాక్షకు విఘ్నేశ్వరుడు అధిపతి

రుద్రాక్ష పైన సహజ సిద్ధంగా వినాయకుని తొండం వలె ఏర్పడును. అలా ఏర్పడినటువంటి రుద్రాక్షనే గణేష్ ముఖి రుద్రాక్ష అనిపిలుస్తారు. ఈ రుద్రాక్షను ధారణకు పూజకు మరియు క్యాష్ బుక్స్ నందు ఉంచుటకు. ధనాగారం నందు ఉంచుటకు ఈ రుద్రాక్షను వినియోగిస్తారు. ఈ రుద్రాక్షను చిన్న పిల్లలు ధరించిన విద్య యందు ఏకాగ్రత కుదిరి చక్కని విద్యావంతులు అవుతారు. ఈ రుద్రాక్షను క్యాష్ బుక్స్ నందు ఉంచిన ధనం ఎప్పుడు నిలువ ఉంటూనే ఉండును. ఎప్పుడు క్యాష్‌బాక్స్ నిండుకుండదు అంటే డబ్బులు లేకుండా ఉండవు. ఈ రుద్రాక్ష సాధారణంగా పంచముఖిలోను మిగతా కొన్ని ముఖాలలో అరుదుగాను కన్పిస్తుంది. వారి జాతకరీత్యా వారు ఆ ముఖము గల గణపతి తొండంతో ఉన్న గణేష్ ముఖి రుద్రాక్ష ధరించి శుభ ఫలితాలు పొందవచ్చు.

## నాగ రుద్రాక్ష



రుద్రాక్షపై సర్పము వలె పడగ ఉండు రుద్రాక్షయే నాగరుద్రాక్ష నాగ దోషాలు కాల సర్ప దోషాలు ఉన్నటువంటి వారు ఈ నాగరుద్రాక్షను పూజలో ఉంచి పూజించుట ద్వారా కుజ, రాహు, కేతు గ్రహ ప్రభావాల వలన ఉన్న దోషాలు సమసిపోతాయి. సంతానం లేని వారు ఈ రుద్రాక్షను పూజించిన తప్పక సంతానం పొందెదరు. ఈ రుద్రాక్షను శరీరమున ధరించరాదు. ఈ రుద్రాక్షను మంగళవారం రాహు కాలంలో ఆవు పాలతో శుద్ధి చేసి ఏదేని మహిమగల శివాలయంలో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకంలో ఉంచి తదుపరి ఈ రుద్రాక్షను ఇంటి నందు పూజా మందిరంలో ఉంచి పూజించాలి. ఏదేని సుబ్రమణ్య క్షేత్రాలకు వెళ్ళినప్పుడు కూడా ఈ రుద్రాక్షను తీసుకువెళ్ళి పూజలు అభిషేకాలు చేయించవచ్చు అప్పుడు రుద్రాక్ష శక్తివంతమవుతుంది. కుజ దోషం కలవారు, కాల సర్పదోషం కలవారు పెళ్ళికాని వారు ఎప్పుడు కాలం కలసిరాక బాధపడేవారు ఈ రుద్రాక్షను పూజించి రుద్రాక్ష అధిదేవత అయిన నాగేంద్రుడి అనుగ్రహం పొంది అష్టైశ్వర్యాలు పొందవచ్చు.

## ఇంద్రమాల



పరమశివుడు కంటి నుండి జాలు వారిన నీటి బిందువు నుండి వచ్చిన ఈ రుద్రాక్షలు ఒక్కో ముఖము గల రుద్రాక్ష కొన్ని రకాల విశేష ఫలితాలను ఇస్తే ఒకటి నుండి 21 ముఖాలు గల ఈ ఇంద్రమాల ధరిస్తే ఎలాంటి ఫలితాలు ఉంటాయో ఇక చెప్పనవసరం లేదు. ఈ ఇంద్రమాల ధరించాలంటే పరమశివుని అనుగ్రహం కావాలి. దానితోపాటు వారికి పూర్వజన్మ సుకృతం కూడా ఉండాలి. అలాంటప్పుడు మాత్రమే ఈ ఇంద్రమాలను ధరించగలం. కొన్ని లక్షల మందిలో ఏఒక్కరికో ఆ యొక్క పుణ్యఫల ప్రభావం చేత ఈ ఇంద్రమాల ధరించగల్గుతారు. ఈ ఇంద్రమాల సామాన్యుడికి అందుబాటులో ఉండేది కాదు. సాక్ష్యాత్ ఇంద్రుడిలాగా రాజ్యాధికారం కావాల్సిన వారు వ్యాపారంలో కింగ్స్ లాగా కావాలనుకునేవారు రియల్ ఎస్టేట్‌లో భూములు బంగారంలా అమ్ముదలుచుకునేవారు, రాజకీయ నాయకులు జనాధారణ వశీకరణం స్త్రీ పురుష ఆకర్షణ కలిగి రాజులాగా వెలుకొందాలనుకునేవారు పరమశివుడి కటాక్షం పొంది అనేక రకాల ఇంద్రభోగాలు అనుభవించాలనుకునే వారు మాత్రమే ఈ ఇంద్రమాలను ధరించగలరు కనుక నూటికో కోటికో ఒక్కరు ధరించే ఈ అసాధారణమాల మన ఊహకు అందని రీతిలో అత్యద్భుతమైన ఫలితాలను ఇస్తుందనటులో ఎటువంటి సందేహం లేదు. కనుక తీరని కోరికలు కలవారు రాజకీయనాయకులు, వ్యాపారవేత్తలు, లీడర్స్ ఈ మాల ధరించి ఫలితాలు పొందగలరు.

## లక్ష్మీ గవ్వలు



తొలి రోజుల్లో డబ్బులు లెక్కించే వస్తువుగా ఈ గవ్వలను వాడే వారు ఎవరు వద్ద ఎన్ని గవ్వలు ఉంటే వారు అంత ధనవంతులుగా గుర్తించేవారు. గవ్వకు ఉన్న విలువ, ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. ఇంతటి ప్రాముఖ్యత గవ్వలకు లభించటానికి గల కారణం గవ్వలు ఐశ్వర్య వృద్ధి ప్రధాతలు ఇవి ఎక్కడ ఉంటే అక్కడ సిరి సంపదలు వెల్లివిరుస్తాయి. గవ్వల గలగలలు ఉన్నచోట లక్ష్మీ దేవి తాండవిస్తుంది. రంగు రంగుల గవ్వలు ఎన్నో ఉన్నా పసుపు రంగులో ప్రకాశించే గవ్వలను లక్ష్మి గవ్వలుగా, లక్ష్మీ దేవికి ప్రతిరూపంగాను భావించి పూజిస్తారు. అందుకే లక్ష్మీ దేవిని పూజించేటప్పుడు శంఖంతోపాటు గవ్వలను కూడా పీఠంపై ఉంచి పూజించటం ఆచారంగా వస్తుంది.

## గోమతి చక్రాలు



ఈ గోమతి చక్రాన్ని సముద్రంలో లభించే అరుదైన లక్ష్మీ ప్రాప్తిని కలిగించే అమూల్యమైన వస్తువు.

ఈ గోమతి చక్రాన్ని ఒక తెల్లటి గుడ్డలో ఉంచి గుప్పెడు కుంకుమను చేర్చి మూటకట్టి ఇంట్లో పూజా మందిరంలో ఉంచుకుంటే కుటుంబసభ్యుల మధ్య ఎటువంటి అభిప్రాయ భేదాలు లేకుండా ఒకరికొకరు సహాయసహకారాన్ని అందిస్తూ ఆనందంగా జీవితాన్ని గడుపగలరు. ఈ గోమతి చక్రాలను వ్యాపార స్థలంలో క్యాష్ బాక్స్‌లో ఉంచితే వ్యాపారం అభివృద్ధి చెందటంతోపాటు స్థిరంగా లక్ష్మీ దేవి నివాసం ఉంటుంది. అలాగే ఉద్యోగస్తులు తమ జేబులో గోమతి చక్రాల మూటను పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తుల నుండి ఎటువంటి సమస్యలు రావు. ఏ కార్యాన్ని తలపెట్టిన విజయవంతమౌతుంది.

## లక్ష్మీతామర మాల



శ్రీ మహాలక్ష్మీ నివసించే పద్మంలో నుంచి ఉద్భవించే అపురూపమైన లక్ష్మీ కటాక్షం కలిగించే తామర గింజల సమాహారమే ఈ లక్ష్మీతామర మాల. ఈ లక్ష్మీతామర మాల జపమునకు, ధరించటానికి ఉపయోగిస్తారు. ఈ లక్ష్మీతామర మాల ఎవరు ధరిస్తారో ఎల్లప్పుడు శ్రీ మహాలక్ష్మీ దేవి వారి వద్దనే ఉంటుంది. ఈ తామర గింజలతో హోమం చేసిన యెడల శ్రీ మహాలక్ష్మీ సంతృప్తి చెంది వెనువెంటనే అష్టఐశ్వర్యాలు ప్రసాదిస్తుంది. ఈ మాలను ఇంటిలోని మహాలక్ష్మీ దేవి చిత్రపటానికి కూడా వేయవచ్చును.

## శ్రీ లక్ష్మీ ఫలం



శ్రీ మహాలక్ష్మికి శ్రీ లక్ష్మీ ఫలానికి సాగరమే పుట్టినిల్లు ఆ అభిమానంతో ఈ లక్ష్మీ ఫలం ఏ ఇంట ఉంటే ఆ ఇంట శ్రీ మహాలక్ష్మీ కొలువై ఉంటుంది. అందుకే దీనిని అదృష్టదాయక దివ్య వస్తువు అని అంటారు. ఇది ఉసిరికాయ అంత పరిమాణంలో బూడిద రంగులో ఉంటుంది. ఆకారంలో చిన్నదైన నారికేళానికి ఉన్నట్లే పీచు, నారికేళానికి ఉండే కళ్ళుల్లాగే ఒక కన్ను ఉంటుంది. సముద్రతీర ప్రాంతాల్లో మాత్రమే లభించే ఈ శ్రీ లక్ష్మీ ఫలం ఆ సముద్రరాజ తనయకి ఎంతో ప్రీతి పాత్రమైనది.

## వైజయంతి మాల



క్షీరసాగర మదనంలో సాక్షాత్తూ శ్రీ మహాలక్ష్మీతో పుట్టిన అమూల్యమైన వస్తువు ఈ వైజయంతి మాల.

ఈ వైజయంతి మాలను విష్ణుమాల, జయమాల అని కూడా అంటారు. ఈ మాలను ధరించిన వారికి జయము నిశ్చయము. శ్రీహరికి ముఖ్యమైన అభరణాలలో వైజయంతి మాల ఒకటి అంతేకాదు ద్వాదశ ఆళ్వార్లలో తొండిరడిప్పాడి ఆళ్వారు సాక్షాత్ వైజయంతి మాల అంశతో జన్మించాడంటే ఈ మాల ఎంత పవిత్రమైందో విదితమౌతున్నది. ఈ మాల ఇంటిలో ఉన్నా, ధరించిన వారి కుటుంబంలో అన్నిట విజయము, లక్ష్మీ కటాక్షము కలుగుతుంది. ఈ మాలను శ్రీ హరికి గాని, శ్రీ కృష్ణుడుకు గాని ఆలయంలో సమర్పిస్తే మీకున్న అన్నీ దోషాలు పోయి సకల శుభాలు



## శ్రీశ్రీశ్రీ రాజశ్యామలా కవచమ్



ప్రతి ఒక్కరికి కావాల్సింది జనాకర్షణ. జనాకర్షణకు అధిదేవత శ్రీ రాజశ్యామలాదేవి జనాకర్షణ ఉంటేనే ధనం, కీర్తి, పేరు వచ్చేది. ఒక్కొక్కరు మారు మూల వ్యాపారం చేస్తున్నా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటుంది. ఎందుకంటే జనాకర్షణ ఉంది కాబట్టి అలా మీకు జనాకర్షణ కలిగించి దుష్ట శక్తులు బారి నుండి నరఘోష నుండి రక్షించే మహిమాన్విత కవచమ్ ఈ రాజశ్యామలా కవచం. ఎన్నో హోమాలు, జపాలు చేసిన ఈ కవచం రూ. 999/- విలువైనది కేవలం రూ. 666/- మాత్రమే. ఈ కవచం బయట మార్కెట్‌లో దొరికే వస్తువు కాదు శాస్త్రోక్తంగా శ్రీశ్రీశ్రీ మరకత రాజ శ్యామలా దేవికి పూజలు, జపాలు చేసిన ఈ కవచ ధారణతో వ్యాపార అభివృద్ధి రాజకీయాలలో గెలుపు, రియల్ ఎస్టేట్‌లో విపరీత ధనాకర్షణ, విద్యార్థులకు ఉత్తీర్ణత, లాంటి ఎన్నో విజయాలు ఈ కవచధారణతో పొందవచ్చు.

## సాలిగ్రామములు



నీలిమేఘ వర్ణంలో ఉంటుంది. ఈ సాలిగ్రామాన్ని నిత్యం నియమ నిష్ఠలతో పూజించే స్త్రీలు సౌభాగ్యాన్ని సుమంగళిత్వాన్ని పొందగలరు. దీనిని పూజించే పురుషులు అన్ని కార్యాలలో విజయం సాధించి సిరిసంపదలు పొందగలరు.

## దక్షిణావర్త శంఖం



శంఖజాతిలో అత్యంత మహిమాన్వితమైనది దక్షిణావర్త శంఖం. ఈ శంఖం ఉన్న ఇంట ఆర్థిక సమస్యలు తొలగును.

## శ్వేతార్క గణపతి :



శ్వేతార్క గణపతి అనగా తెల్ల జిల్లేడు మొక్కతో చేసినటువంటిది. దీనిని గృహంలో పెట్టడం వలన నరదిష్ఠి తొలగిపోయి, ఉపద్రవాలు, విషప్రయోగాలు, సర్వవిఘ్నాలు తొలగి, సర్వ సుఖాలు కలుగుతాయి.

## టైగర్ స్టోన్ గణపతి



ఈ గణపతిని పూజించడం వలన రాహు కేతువుల దోషము నివారించబడును. టైగర్ స్టోన్ రాహువు గ్రహమునకు ప్రతీక. దీనితో చేసిన గణపతిని పూజించడం వలనన కాలసర్ప దోష నివారణ జరుగును.

## మరకత (పచ్చ) గణపతి :



ఈ మరకత గణపతి వ్యాపారాభివృద్ధి ప్రధాత దీనిని పచ్చ గణపతి అని కూడా అంటారు. పచ్చరంగు అంటే అభివృద్ధికి, ఉత్పత్తికి చిహ్నం. ఈ విగ్రహాన్ని గృహమునందు గాని, వ్యాపార కార్యాలయాల్లో గాని ఉంచి పూజిస్తే, వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. జాతకరీత్యా బుధ గ్రహ దోషం ఉన్నవారు దీనిని పూజించడం శుభప్రదం.

## స్పటిక గణపతి :



స్పటికం అంటే భూమి పొరలలో దొరికే రత్నం. ఇది చాలా స్వచ్ఛమైనది. దీనిలో లక్ష్మీదేవి నివసిస్తుందని నమ్మకం. అటువంటి స్పటికంతో గణపతి విగ్రహము చాలా శ్రేష్ఠము. దీనివలన లక్ష్మీ గణపతి అనుగ్రహము పొంది జనాకర్షణ జరుగును.

## పాదరస శివలింగం :



రస లింగంగా బాసిల్లే ఈ పాదరస శివలింగానికి స్త్రీలైనా, పురుషులైనా భక్తి శ్రద్ధలతో పూజించినవారికి ఇహ జీవితంలో సుఖసంతోషాలు, యశస్సు, వంశాభివృద్ధి, ఆయురారోగ్యాలు చేకూరుతాయి. శివానుగ్రహం పొంది శని, కాలసర్ప దోషాలు నివారింపబడతాయి.

## స్పటిక శివలింగము :



ఈ స్పటిక శివలింగము పూజించడం వలన మనకు శుక్ర గ్రహ దోషము తొలగును. సుఖ సంపదలు, ధన, ధాన్యములు వాటంతట అవే వచ్చును.

## మరకత సరస్వతి :



బుధ గ్రహము మనకు బాగా అనుకూలించాలి అంటే సరస్వతి అనుగ్రహము కావాలి. మరకత సరస్వతికి ప్రతిరోజు మనస్కారం చేస్తే చదువులో ఉత్తీర్ణత కలుగుతుంది. అంటే చదువులో మంచి ఏకాగ్రత సాధించి అభివృద్ధిలోకి వస్తారు.

## మరకత సాయిబాబా :



ఇతడినే పచ్చ సాయిబాబా అని అంటారు. బుద్ధి, ప్రజ్ఞా పాటవములు పెరగాలంటే బుధ గ్రహ అనుగ్రహం కావాలి. ఈ మరకత సాయిని మీ గృహమునందు ఉంచినట్లయితే మీ పిల్లలకు, అందరికి బుద్ధి ప్రజ్ఞా పాటవములు ఖచ్ఛితముగా పెరుగుతాయి.

## స్పటిక శ్రీ యంత్రం :



స్పటికం అంటే భూమి పొరలలో దొరికే రత్నం. ఇది చాలా స్వచ్ఛమైనది. దీనిలో లక్ష్మీ నివసిస్తుందని నమ్మకం. దీనిని గృహమునందుకాని, వ్యాపార స్థలాలు, కార్యాలయాలలో కాని ఉంచి పూజించడం వలన వాస్తు దోషాలు తొలగి లక్ష్మీ కృపకు పాత్రులవుదురు.

## మరకత శ్రీ చక్రము :



మరకత శ్రీ చక్రము ఏ ఇంట్లో ఉంటుందో ఆ ఇంట్లో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి, ధన, ధాన్య, వంశాభివృద్ధి నిరంతరముగా నిత్య కళ్యాణము పచ్చతోరణముగా జరుగును.

## స్పటిక మాల :



ఈ స్పటిక మాలను ధరించడం వల్ల శరీర ఉష్ణోగ్రతను ఆధీనంలో వుంచి రక్తప్రసరణ, నాడీమండల వ్యవస్థ శుద్ధి జరిగి హృదయం షట్చక్రాలు, మణిపూరకం ఉత్తేజమవుతాయి. ఇందువల్ల గొప్ప తేజస్సు, ఆత్మ జ్ఞానం, దూరదృష్టి, సమయస్ఫూర్తి, బుద్ధి కుశలత, మనో నిగ్రహం, ఏకాగ్రత, ఆత్మస్థైర్యం చేకూరతాయి.

# శ్రీశ్రీశ్రీ రాజశ్యామలమహిమాన్వితమాల



ఎన్ని పూజలు చేసినా, ఎంతమంది జ్యోతిష్యులని కలిసినా, ఎన్ని పరిహారాలు చేసినా మీ జాతకం మారలేదా? ఎంతో మంది రాజకీయ, వ్యాపారవేత్తలును గెలిపించిన ప్రపంచంలో ఎక్కడలేనటువంటి ఒక్క మా పీఠంలో మాత్రమే గల శ్రీశ్రీశ్రీ రాజశ్యామలాదేవి మరకత విగ్రహంకు 21 రోజులు విశేషపూజలు మీ పేరు గోత్రాలతో చేసి మీకు ఆ అమ్మ అనుగ్రహంతో నిండిన రాజశ్యామలామాలను ఇవ్వటం జరుగుతుంది. ఈ మాల ధరించి ఎంతో మంది రాజకీయాల్లో నెగ్గి విజయం సాధించారు. రియల్ ఎస్టేట్స్ వారికి, వ్యాపారస్తులకు విపరీత జనాకర్షణకు ఒకే ఒక పరిష్కారం ఈ రాజశ్యామలా మాల. మరకతశ్యామవర్ణంతో విలసిల్లే సాత్విక దేవతా స్వరూపం శ్రీమాతంగిదేవి దశమహా విద్యలలో 9వ మహావిద్య అత్యంత ప్రసిద్ధి పొందిన మహా విద్య ఈ దేవిని ఉపాసించడం అనన్య సామాన్యం. ఈ దేవిని ఉపాసించి లక్షల జపాలు, హోమాలు చేసి ఆదేవి అనుగ్రహంతో దేవిని ప్రాణ ప్రతిష్ట చేసిన ఈ మాలను ధరించి ఈ దేవతను ఆశ్రయిస్తే ఆదేవత అనుగ్రహంతో రాజ్యప్రాప్తి, అష్టైశ్వర్య సిద్ధి కలుగుతుందటలో, ఎటువంటి సందేహం లేదు అత్యంత జనాకర్షణ కలిగించడంలో రాజశ్యామలాదేవిని మించిన దేవతలేనే లేదు. ఈ దేవిని ఉపాసించి లక్షల జపాలు, హోమాలు చేసి ప్రాణ ప్రతిష్ట చేసిన ఈ మాల ఒక అద్భుతం.

వాక్సిద్ధి కలిగించడంలో అసాధారణ కవిత పటిమ కోసం ఈ మాల ధరించడం ద్వారా వాక్ప్రవాహం కలిగి సంగీత సాహిత్యాలలో ఒక గొప్ప కీర్తిని కలిగిస్తుంది ఈ రాజ శ్యామలాదేవి అనుగ్రహంతో సాధించలేనిది ఏదీ లేదు. శ్రీ రాజశ్యామలాదేవి మహిమాన్వితమైన మాల ధరించి మీ కోర్కెలు నెరవేర్చుకొని దేవి యొక్క కరుణాకటాక్ష వీక్షణాలకు పాత్రులై మాతంగి దేవి యొక్క అనుగ్రహం పొంది ఆయురారోగ్య అష్ట ఐశ్వర్య వంతులై తులతూగుదురు గాక. రూ. 9999/- విలువైన ఈ వెండిమాల ప్రత్యేకంగా మీ కోసం

**కేవలం రూ. 10116/- లు మాత్రమే.**

# శ్రీశ్రీశ్రీ మరకత రాజశ్యామలా దేవి గల ఏకైక పీఠం



## మీ భవిష్యత్ తెలుసుకోండిలా

శ్రీ కామాక్షి పీఠం వ్యవస్థాపకులు శ్రీ దేవి ఉపాసకులు, అమ్మవారి అనుగ్రహం పొందిన బ్రహ్మశ్రీ శైలేంద్రనాథ్ శర్మ గారి ద్వారా మీ జాతక ఫలితాలు తెలుసుకోదలించిన వారు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ఊరు వివరాలు వాట్సాప్ ద్వారా తెలిపి మరియు గురు దక్షిణ రూ. 499/- పంపిన మీకు సంపూర్ణ జాతకము మీకు మెయిల్ ద్వారా కాని, వాట్సాప్ ద్వారా కాని పంపబడును.

G Pay Paytm PhonePe ల ద్వారా చెల్లించగలరు
8333812444

# శ్రీ కామాక్షి పీఠం

శ్రీకామాక్షి దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ శైలేంద్రనాథ్ శర్మ గారు

ఫోన్ : 84484 44356